హదీసు 20 الحديث

# సిగ్గు (బిడియం) యొక్క మద్దత్తు, రక్షణ

عَنْ أَبِي مَسْعُودٍ عُقْبَةَ بْنِ عَمْرٍو الْأَنْصَارِيِّ الْبَدْرِيِّ (رضي الله عنه) قَالَ: قَالَ رَسُولُ اللَّهِ (صلى الله عليه وسلم) "إنَّ مِمَّا أَدْرَكَ النَّاسُ مِنْ كَلَامِ النُّبُوَّةِ الْأُولَى: إذَا لَمْ تَسْتَحِ فَاصْنَعْ مَا شِئْتَ".

رَوَاهُ الْبُخَارِيُّ [رقم:٣٤٨٣].

## పదాల విశ్లేషణ

**أَدْرَكَ النَّاسُ** **'అద్‌రకన్నాసు'** : ప్రజలు పొందారు.

**مِنْ** **'మిన్'** : నుంచి/నుండి

**كَلَامُ النُّبُوَّةِ الْأُولَى** **'కలామున్ను బువ్వతిల్ ఊలా'** : పూర్వపు ప్రవక్తల వాక్కులు.

**تَسْتَحِيْ** **'తస్‌తహి'**: (క్రియ) : సిగ్గు పడుతున్నాడు, బిడియంగా వుంటున్నాడు.

భాషా పరంగా అర్థం:(క్షీణత మరియు దాపరికం). మనిషి తనలో ఏదైన నీచగుణం కనబడినప్పుడు క్షీణతకి మరియు దాపరికాలకు లోనవుతాడు.

జాతీయ పరంగా అర్థం: మంచి కార్యాన్ని ప్రోత్సాహించి, నీచమైన కార్యాన్ని విడనాడుటకు నిలబడే మనస్సు యొక్క లక్షణం.

**صَنَعَ** **'సనఅ'** (క్రియ) : చేసినాడు

**مَا شِئْتَ** **'మా షిఅ్‌త'** : ఏదైతే నీవు కోరుకున్నావో.

## అనువాదం

హజ్రత్ అబూ మస్ఊద్ ఉఖ్బా బిన్ అమ్ర్ అన్సారీ (رضي الله عنه) కథనం: దైవ ప్రవక్త (ﷺ) ఇలా ప్రభోదించారు: గత ప్రవక్తల నుంచి ప్రజలు నేర్చుకున్న పాఠాల్లో "నువ్వు సిగ్గు విడిచినప్పుడు ఇష్టం వచ్చింది చేసుకో" అన్నమాట కూడా ఉంది.

---

**పుస్తక సూచనలు**

సహీహ్ బుఖారి- 3483 .
తెలుగు రియాజుస్సాలిహీన్ - 2, పేజి 836, హ1846.
(సహీహ్ బుఖారి, అంబియా ప్రకరణం)

## హదీసు ప్రయోజనాలు

1. సిగ్గు (బిడియం) అనేది నైతిక గుణాల్లోనిది. అది పూర్వపు 'షరీఅత్'ల నుండి వచ్చినది.
2. సిగ్గు అనేది **'ఈమాన్'**లోనిదే. దీనికి ఆధారం: "సిగ్గు ఈమాన్ లోనిదే".
3. మంచి కార్యాలతో దైవసందేశహరులు ఏకీభవించారు.
4. సిగ్గు పట్ల ప్రోత్సాహించడం జరిగింది. దాన్ని అల్లాహ్ దయతో దృఢపరచాలి.
5. చెడును నివారించే మార్గాల్లో సిగ్గు కూడ ఒక మార్గమే.
6. ఇస్లాం ఉన్నతమైన వాటి వైపు పిలుస్తుంది. నీచమైన వాటిని నివారిస్తుంది.
7. **'జబరియహ్'** (ఒక వర్గం) విశ్వాసాలను తిప్పికొట్టబడింది. దాసుడు అనుకున్నది కూడా చేయగలుగుతాడు అని నిరూపించబడింది. దీనికి ఆధారం: **"ఇష్టం వచ్చింది చేసుకో"**.